భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

కాళేశ్వరం, ఆగస్టు 30 : ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని అధికారులను కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. శుక్రవారం మహదేవపూర్ మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ముందుగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అటవీ, రెవెన్యూ, భూముల వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరగా పూర్తి చేయాలని, పూర్తయిన వాటికి నిధులు మంజూరు చేయాలన్నారు. తహసీల్ కార్యాలయ భవన నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతున్నదని, తక్షణమే కాంట్రాక్టర్‌ను తొలగించి మరొకరికి నిర్మాణ బాధ్యతలు అప్పగించి త్వరగా అందుబాటులోకి తేవాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న మాడా భవన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలని సూచించారు. అనంతరం తహసీల్ కార్యాలయ నిర్మాణ పనులను కలెక్టర్ సందర్శించారు.

పీహెచ్‌సీ తనిఖీ..

స్థానిక ప్రభుత్వ దవాఖానను కలెక్టర్ సందర్శించి వైద్య సేవలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యుడికి సూచించారు. దవాఖానకు వచ్చే రోగుల నివేదిక అందజేయాలని ఆదేశించారు. డయాలసిస్ విభాగం, క్యాజువాలిటీ, జనరల్ వార్డులను పరిశీలించారు. ఆసుపత్రి వెనుక వైపు ప్రహరీ లేకపోవడంతో పశువులు ఆవరణలో సంచరిస్తున్నాయని నాయకులు తెలుపగా, వెంటనే ప్రతిపాదనలు పంపాలని పంచాయతీరాజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అక్కడ నుంచి కాలినడకన ప్రభుత్వ పాఠశాలకు వెళ్లారు. భవన సముదాయాన్ని పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. నూతన మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న గదులకు తలుపులు, కిటికీలు, మరమ్మతులు చేయడానికి వెంటనే నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బాలికల పాఠశాలలో ముఖ కదలికల ద్వారా మా ట్లాడగలిగే విద్యార్థుల నైపుణ్యతను పరీక్షించి విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. పంచాయతీరాజ్ ఈఈ దిలీప్, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ ప్రహ్లాద్, మాజీ ఎంపీపీ రాణీబాయి, మాజీ సర్పంచ్ రాజబాపు తదితరులు ఉన్నారు.

రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు

ఏటూరునాగారం, కన్నాయిగూడెంలో మంత్రి సీతక్క పర్యటన

ఏటూరునాగారం/ కన్నాయిగూడెం, ఆగస్టు 30 : ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల్లో శుక్రవారం మంత్రి సీతక్క శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఏటూరునాగారంలో చేపల మార్కెట్ నుంచి వై జంక్షన్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఇందుకోసం సీఆర్ఆర్ నిధుల నుంచి రూ.75లక్షలు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రూ. 30లక్షలతో నిర్మించి జడ్పీ క్యాంపు కార్యాలయం(అదనపు తరగతి గదుల) భవనాన్ని ప్రారంభించి గదులను పరిశీలించారు. కలెక్టర్ సీటులో కూర్చోగా మంత్రి సీతక్క శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. వెంకటాపురం మండలం ఎదిర గ్రామానికి చెందిన కొండ గొర్ల కల్యాణ్ అనే వ్యక్తిని బండిపైన మండల పరిషత్ కార్యాలయం వద్దకు తీసుకురాగా మంత్రి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తీసుకున్నారు. తలలో రక్తం గడ్డ కట్టడం వల్ల ఆపరేషన్ చేయాల్సి వస్తుందన్నారు. వెంటనే ములుగు వైద్యశాలకు తీసుకవస్తే అక్కడ పరీక్షలు చేసి నిమ్సుకు తరలించేలా చర్యలు తీసుకుంటానని మంత్రి వారికి హామీ ఇచ్చారు. రొయ్యూరు, కొండాయి, ఏటూరునాగారం గ్రామాలకు చెందిన పలువురు ప్రజలు ఇండ్ల స్థలాలు, బ్రిడ్జి నిర్మాణం, తదితర సమస్యలపై వినతిపత్రాలు ఇవ్వగా మంత్రి స్వీకరించారు. కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెంలో కలెక్టర్ టీఎస్ దివాకర, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రాతో కలిసి మంత్రి సీతక్క గిరిజన విద్యా వికాస కేంద్రాన్ని పునఃప్రారంభించారు. 2001-02లో పాఠశాల ప్రారంభమైంది. వచ్చిన ఉపాధ్యాయులు బదిలీల్లో వెళ్లిపోవడంతో పాఠశాలను మూసివేశారు. అప్పటి నుంచి పాఠశాల ఉన్నట్లు అధికారులు గుర్తించకపోవడంతో వెలుగులోకి రాలేదు. ఈ విద్యా సంవత్సరం కూడా ఉపాధ్యాయుడు వస్తున్నా విద్యార్థుల నమోదు లేక పోవడంతో గ్రామస్తులు ఐటీడీఏ పీవోకు ఫిర్యాదు చేయడంతో పాఠశాలను తిరిగి ప్రారంభించారు. అనంతరం దగ్గరలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు.

ఏటూరునాగారంలో సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సీతక్క. పక్కన కలెక్టర్ దివాకర

వెలుగులోకి వచ్చింది ఇలా..

2023 విద్యా సంవత్సరంలో 317 జీవోలో భాగంగా పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడిని ప్రభుత్వం కేటాయించింది. అప్పటి నుంచి పాఠశాల తిరిగి తెరుచుకోవడంతో వెలుగులోకి వచ్చింది. కార్యక్రమంలో ఈఈ అజయ్‌కుమార్, తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఎంపీవో కుమార్, మండల ప్రత్యేకాధికారి రాంపతి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, మాజీ జడ్పీటీసీ నామచందు, నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, దేవేందర్, ఎల్లయ్య, వలియాబీ, గౌస్, ఖలీల్, ముక్కెర లాలయ్య, నర్సింగారావు, అప్పర్, కర్ల అరుణ, కన్నాయిగూడెం తహసీల్దార్ సలీం, ఎంఈవో రాజేశ్ పాల్గొన్నారు.

ప్రైవేట్ ల్యాబ్, క్లినిక్‌ల పరిశీలన

వాజేడు, ఆగస్టు 30 : 'మంచం పట్టిన మన్యం ఏజెన్సీలో విజృంభిస్తున్న విషజ్వరాలు, అనుమతిలేకుండా నిర్వహిస్తున్న ల్యాబ్‌లు, పరిమితికి మించి ఆర్ఎంపీల వైద్యం' అనే శీర్షిక 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైంది. కాగా, శుక్రవారం ఏటూర్‌నాగారం ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతికుమార్ స్పందించి, స్థానిక వైద్య బృందంతో కలి సి నాగారం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరామ రక్తపరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. రికార్డులు, అనుమతి పత్రాలు పరిశీలించగా, రెన్యువల్ కాకపోవడంతో రెన్యువల్ చేయించుకోవాలని, లేకుంటే సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం నాగారం, జగన్నాథపురం గ్రామాల్లోని ఆర్ఎంపీ క్లినిక్‌ను పరిశీలించారు. పరిమితికి మించి వైద్యం చేస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో అనుమతిలేకుండా ల్యాబ్ లు నిర్వహిస్తే సీజ్ చేస్తామన్నారు. వైద్యాధికారి మహేందర్, సబ్ యూనిట్ అధికారి నర్సింహారావు, హెల్త్ సూపర్‌వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతికుమార్

పీహెచ్‌సీలను తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

మంగపేట: బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీని శుక్రవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో విపిన్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దవాఖానలోని వివిధ రికార్డులు, వార్డును పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. సిబ్బంది సమయ పాలన పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

మల్హర్ (కాటారం), ఆగస్టు 30 : దోపిడీ దొంగల దాడిలో గాయపడిన బాధితులను శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. కాటారం మండలం బస్వాపూర్‌లో బుధవారం అర్ధరాత్రి దొంగతనం జరిగిన పగడాల తిరుపతి ఇంటిని ఆయన పరిశీలించారు. అనంతరం భూపాలపల్లిలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న తిరుపతి భార్య స్వర్ణలతను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రావు, తాజొద్దీన్ తదితరులు ఉన్నారు.

పరామర్శిస్తున్న పుట్ట మధు

గంజాయి ఏట్టివేత

- ఇద్దరు వ్యక్తుల అరెస్టు
- యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి
- ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

వాజేడు, ఆగస్టు 30 : నిషేధిత గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను సీఐ బండారు కుమార్ గురువారం రాత్రి అరెస్టు చేశారు. కాగా, శుక్రవారం ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. వాజేడు గ్రామ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే రహదారి జంక్షన్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు అక్కడ తనిఖీ చేస్తుండగా, పోలీసులను చూసి ఇద్దరు వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించగా, వారిని పట్టుకొని అదుపులోకి తీసుకొని విచారించగా, వారు ఆంధ్రప్రదేశ్ అల్లూరిసీతారామరాజు జిల్లా వీఆర్‌పురం మండలం చొప్పలి రామవరం గ్రామానికి చెందిన పొన్నాడ దుర్గ శివ, కుంజ నగేశ్‌గా గుర్తించారు. ఈ మేరకు వారి వద్ద నుంచి 15, 670 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. యువతను గంజాయికి బానిస చేసి, చేడ గొట్టే ప్రయత్నం చేస్తున్నారని, యువత వ్యసనాలకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు.

వివరాలు తెలుపుతున్న ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, వెంకటాపురం సీఐ కుమార్

గ్రామాల్లో ఫీవర్ సర్వే

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 30: మండల పరిధిలోని నూగూరు, చర్ల్పేట, చొక్కాల, వెంగల్‌రావుపేట, అలుబాక గ్రామాల్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇంటింటా ఫివర్ సర్వేను శుక్రవారం చేపట్టారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఆశీశ్, సాహెల్, వినయ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నవరాత్రులకు అనుమతులు తీసుకోవాలి

మంగపేట, ఆగస్టు 30: వినాయక చవితి సందర్భంగా ఆయా గ్రామాల్లో నవరాత్రి ఉత్సవ మండపాలు ఏర్పాటు చేసుకోనున్న నిర్వాహకులు పోలీసు శాఖ అనుమతి పొందాలని ఎస్సై టీవీఆర్ సూరి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఉత్సవ మండప నిర్వాహకులు వివరాలు స్టేషన్‌లో తెలిపి పోలీసుల అనుమతి పొందాలన్నారు.

రక్తదాన శిబిరం

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 30 : చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 10 యూనిట్ల రక్తాన్ని ఏటూరునాగారం ప్రభుత్వ దవాఖానకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, సాయిపవణ్, నరేంద్రకుమార్, జగదీశ్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

సారయ్య ఆశయాలను కొనసాగించాలి

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 30: సీపీఎం నాయకుడు జ్ఞానం సారయ్య ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర నాయకులు బండారి రవికుమార్, సూడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో సారయ్య 4వ వర్ధంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, నాయకులు సాంబశివరావు, రాజేందర్, శ్రీను, చిరంజీవి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఏర్పరచుకోవాలి

ములుగురూరల్, ఆగస్టు 30 : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన ఏర్పరచుకోవాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. శుక్రవారం మండలోని పందికుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేసి, విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు చట్టాలు, బాల్య వావాహ నిరోధక, మోటర్ వెహికిల్, ర్యాగింగ్ నిరోధక చట్టాలపై వివరించారు. న్యాయవాదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మంగపేట, ఆగస్టు 30 : మండలంలోని బోరున ర్సాపురానికి చెందిన డి గణేశ్‌బాబు-కల్పన దంపతుల కుమారుడు హిమచంద్ర పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా వృద్ధాశ్రమంలో శుక్రవారం అన్నదానం చేశారు. ఆశ్రమ నిర్వాహకురాలు సామ్రాజ్యం పాల్గొన్నారు.

కమలాపురం హైస్కూల్లో..

మండలంలోని కమలాపురానికి చెందిన అన్నపురెడ్డి రాణాప్రతాప్‌రెడ్డి కుమారుడు శ్రీరామ్‌గోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు శుక్రవారం భోజనాలు ఏర్పాటు చేశారు. హెడ్మాస్టర్ శ్రీనివాస్, జ్వాలా ట్రస్టు సిబ్బంది నరేశ్, రాకేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 30 : మండలంలోని చిరుతపల్లిలో ఇల్లు కోల్పోయిన ఏ కృష్ణమూర్తి బాధిత కుటుంబానికి కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు శుక్రవారం నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఇందిర, హనుమంతు, కామేశ్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై పట్టింపులేదా?

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

గణపురం,ఆగస్టు 30 : గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు, ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకున్న అధికారులే లేరని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని చెంచుకాలనీలోని పేరుకుపోయిన చెత్త, మురుగు కాలువ నీరు గణప సముద్రంలోకి వెళ్తున్న పరిసరాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని, ఇటీవల గవర్నర్ పర్యటన సందర్భంగా ప్రధాన రహదారుల వెంట మాత్రమే శుభ్రం చేసి గ్రామంలోని వీధులను పట్టించుకోలేదన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పీహెచ్‌సీలో సిబ్బంది, అవసరమైన మందులు అందుబాటులో లేక జ్వరపీడితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఐదు మండలాలకు తాగునీరు అందించే ఘనపసముద్రంలోకి మురుగునీరు చేరి నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న కరుణాకర్‌రెడ్డి

గణప సముద్రంలో కలుస్తున్న వ్యర్థాలు

రామప్ప దేవాలయాన్ని సందర్శించిన పాలకుర్తి ఎమ్మెల్యే

శిల్పకళను చూస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

వెంకటాపూర్ ఆగస్టు 30: రామప్ప దేవాలయాన్ని శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి సందర్శించారు. అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ ఆమెకు స్వాగతం పలికి రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. ఆమెవెంట ఎక్సైజ్ సతీశ్, పోలీస్, టూరిజం, దేవాదాయ శాఖల సిబ్బంది ఉన్నారు.

కోనోకార్పస్ మొక్కలు నాటొద్దు

మహాముత్తారం, ఆగస్టు 30 : కోనో కార్పస్ మొక్కలు పర్యావరణం, ప్రజారోగ్యానికి పెను ముప్పుగా మారుతున్నాయి. మండల వ్యాప్తంగా ఈ మొక్కలు నాటారు. వీటి పేరు వింటేనే పర్యావరణ ప్రేమికులు, ప్రజలు హడలెత్తుతున్నారు. ప్రసారమాద్యమాల్లో మొక్కలతో శ్వాసకోస సమస్యలు వస్తున్నాయంటున్నారు. పంచాయతీల్లో రోడ్డుకు ఇరువైపులా సుందరీకరణ కోసం వీటిని పెంచారు. ఈ విదేశీ మొక్కలను నాటడం మానేసి అందరికీ మేలు చేసే స్వదేశీ మొక్కలు నాటాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

కోనో కార్పస్ మొక్క

గోదావరిలో స్నానాలు చేస్తున్న భక్తులు

కాళేశ్వరంలో శ్రావణ శుక్రవారం సందడి

కాళేశ్వరం, ఆగస్టు 30 : శ్రావణ శుక్రవారం సందర్భంగా కాళేశ్వరం ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ముందుగా గోదావరిలో స్నానాలు చేసి నదీమాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. పార్వతి అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజలు చేశారు.

కాళేశ్వరం ఆలయ ధర్మకర్తల దరఖాస్తుల స్వీకరణ

కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయానికి ధర్మకర్తలను ఆహ్వానిస్తున్నట్లు ఈవో మరుతి తెలిపారు. ఈ మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ నుంచి ఆదేశాలు వచ్చినట్లు చెప్పారు. సంవత్సరం పాటు ధర్మకర్తలుగా ఉండేందుకు వరంగల్‌లోని దేవాదాయ ధర్మాధాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. నేటి నుంచి 20 రోజుల లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 14 మంది ధర్మకర్తలకు ఒక ఎక్స్‌అఫిషీయో మెంబర్(అర్చకుడు)మొత్తం 15 మంది దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు

తాడ్వాయి, ఆగస్టు 30 : మండలకేంద్రంలోని నర్సింగాపురంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గురువారం రాత్రి గ్రామంలో నడుచుకుంటూ వెళ్తున్న ఇద్దరు వ్యక్తులపై దాడి చేశాయి. అలాగే శుక్రవారం కృషిక్ (3) అమ్మమ్మతో కలిసి తాగునీరు తీసుకొచ్చేందుకు వెళ్తుండగా దాడి చేశాయి. దీంతో చేతికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాలుడి దవాఖానకు తరలించగా, గాయం పెద్దదిగా ఉండడంతో వైద్యుల సూచనల మేరకు ములుగు దవాఖానకు తరలించారు. పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చికిత్స పొందుతున్న కృషిక్

కోటగుళ్లలో ప్రత్యేక పూజలు

గణపురం, ఆగస్టు 30 : శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కాకతీయుల కళాక్షేత్రం కోటగుళ్లలో గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకుడు జూలపల్లి నాగరాజు పూజలు ప్రారంభించారు. భక్తులు స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం గోమాతలను ప్రత్యేకంగా అలంకరించి పట్టు వస్త్రాలు పూలమాలను సమర్పించి పూజలు చేశారు. స్వామివారిని అర్ధనారీశ్వర రూపంలో ఎరుపు పసుపు పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఇసుక లారీ, ట్రాక్టర్ సీజ్

రేగొండ, ఆగస్టు 30 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ, ట్రాక్టర్‌ను సీజ్ చేసి యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సందీప్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని లింగాల క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రేగొండ వైపు వెళుతున్న లారీ, ట్రాక్టర్‌ను పరిశీలించగా అందులో ఇసుక ఉందన్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండానే ఇసుక తరలిస్తున్నట్లు వాహన యజమానులు ఒప్పుకోవడంతో వాహనాలను స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. దమ్మన్నపేట గ్రామానికి చెందిన లారీ ఓనర్ నడిపెల్లి శ్రీనివాసరావు, చిట్యాల మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఓనర్ మర్రి అశోక్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే మండలంలోని రాయపల్లి గ్రామంలో నిల్వ చేసిన రెండు ఇసుక డంప్‌లను సీజ్ చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

గోవిందరావుపేట, ఆగస్టు 30 : మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు బీఆర్ఎస్ నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు లాకావత్ నర్సింహానాయక్ మాట్లాడుతూ దుంపిల్లగూడెం గ్రామానికి చెందిన మురహరి అంజలికి రూ. 17,500, రాంనగర్ గ్రామానికి చెందిన భూక్యా స్వరూపకు రూ. 17,000 మంజూరు కాగా, చెక్కులను వారి కుటుంబసభ్యులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్, స్వామి, నాయకులు స్వామి, బిక్కు, లక్ష్మణ్, రాజు, నర్సింహ, ప్రేమ్‌సింగ్, లాలు, రమేశ్, పకిరా ఉన్నారు.

మల్లూరు హుండీ లెక్కింపు

మంగపేట, ఆగస్టు 30 : మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహాస్వామి దేవస్థాన హుండీ శుక్రవారం లెక్కించారు. రూ.7 లక్షల 52 వేల 50 ఆదాయం సమకూరినట్లు ఈవో సత్యనారాయణ తెలిపారు. దేవాదాయ శాఖ పరకాల డివిజన్ పరిశీలకుడు అనిల్‌కుమార్, ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక

ములుగురూరల్, ఆగస్టు 30 : రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ సబ్ జూనియర్ పోటీలకు ములుగు మండలంలోని మల్లంపల్లిలోని ఏటూరునాగారం సోషల్ వెల్ఫేర్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని గురుకుల ప్రిన్సిపా ల్ అంకయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. పాఠశాలకు చెందిన డీ స్మరత్, జీ అకాశ్ ఈ నెల 29న వరంగల్‌లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పీడీ శ్రీధర్, పీఈటీ ప్రశాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న హరికృష్ణ

బాలలను పనిలో పెట్టుకోవద్దు

వాజేడు/ఏటూరునాగారం, ఆగస్టు 30 : బాల కార్మిక వ్యవస్థ ఓ సామాజిక దురాచారమని, పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు సాంబశివరావు, డీసీపీయూ పరిరక్షణ అధికారి హరికృష్ణ అన్నారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలలు వారికి ఉన్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. కస్తూర్బా పాఠశాల ప్రత్యేకాధికారి అరుణ, ఓఆర్‌డబ్ల్యూ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వాజేడు మండలకేంద్రంలోని స్థానిక జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు బాలకార్మికుల చట్టంపై డీసీపీయూ బాలల పరిరక్షణ అధికారి సుమన్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సోయం ఆనందరావు, ఉపాధ్యాయులు స్వరూప్‌సింగ్ పాల్గొన్నారు.

విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలి

ములుగురూరల్, ఆగస్టు 30 : సెప్టెంబర్ 1న పింఛన్ విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని ములుగు జిల్లా టీఎస్‌జీవో అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ పోలు రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న ఉద్యోగస్తులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లెకార్డులతో ర్యాలీ తీయాలని సూచించారు. ఉద్యోగ సంఘాల నాయకులు సతీశ్, రవికాంత్, వాసుదేవరెడ్డి, చైతన్య, శ్రీనివాస్, సరిత, శ్రీవాణి, జేసింత, వరుణ్, రామ్‌గోపాల్, వీరస్వామి, రవీందర్, శ్రీనివాస్ స్వామి, యశ్వంత్, భాస్కర్, సాజిత్ పాల్గొన్నారు.

తహసీల్దార్ వీరస్వామి సేవలు మరువలేనివి

తహసీల్దార్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

మంగపేట, ఆగస్టు 30 : మంగపేట తహసీల్దార్‌గా భైరి వీరస్వామి సేవలు మరువలేనివని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేకాధికారి తులరవి అన్నారు. తహసీల్దార్ ఉద్యోగ విరమణ సందర్భంగా స్థానిక రైతువేదికలో శుక్రవారం తహసీల్దార్ ఉద్యోగ విరమణ అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారితో పాటు, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, మాజీ చైర్మన్ శివప్రసాద్, ఆయా మండలాల తహ